జైత్ర
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

PRGI NO TGTEL/26/A2948

జ్యోతి శ్వేత
JYYOTHI SHWETHA
దినపత్రిక

హైదరాబాద్ ॥సంపుటి:1 ॥ సంచిక: 11 ॥ బుధవారం ॥ 10-6-2026 ॥ పేజీలు: 8 ॥ వెల 3/-





# హైదరాబాద్‌ను ముంచెత్తిన వర్షం

## ప్రధాన రహదారులపై ట్రాఫిక్ జామ్.. వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు

**హైదరాబాద్, జూన్ 9:** హైదరాబాద్ నగరంలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ముఖ్యంగా సైబరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కుండపోత వాన పడటంతో జనజీవనం కొంతసేపు అస్తవ్యస్తమైంది. కార్యాలయాల నుంచి ఇంటికి తిరిగి వెళ్లే సమయంలో వర్షం ప్రారంభం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. (మిగతా 2వ పేజీలో)



# మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యం



- ఆర్టీసీకి మరో 3 వేల బస్సులు
- మహిళా శక్తికి ప్రభుత్వం పెద్దపీట
- సికింద్రాబాద్‌లో మహిళా వారోత్సవాలు
- పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జూన్ 9** రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో మహిళా సంఘాల ద్వారా మరో మూడు వేల బస్సులను అద్దె ప్రాతిపదికన టీజీఎస్‌ఆర్టీసీకి అప్పగించనున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం మహిళా శక్తి పథకం కింద ఆర్టీసీకి అప్పగించిన 553 బస్సులకు (-2వ పేజీలో)



## తమిళనాడులో మహిళల రక్షణ కోసం..

# 'సింగప్పెన్' టాస్క్ ఫోర్స్

తమిళనాడు సీఎం విజయ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మహిళల భద్రత కోసం రాష్ట్రంలో 'సింగప్పెన్ స్పెషల్ టాస్క్ ఫోర్స్' అనే ప్రత్యేక మహిళా పోలీ స్ విభాగాన్ని ప్రారంభించారు. మహిళ లు, పిల్లలపై నేరాలను ఆపేందుకు, ఏదైనా సమస్య వచ్చినప్పుడు వెంటనే స్పందించేందుకు వీలుగా ఈ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈ విభా గానికి రూ.354 కోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. సింగప్పెన్ దళం చిహ్నాన్ని ఆవిష్కరించి.. ఆ బృందాల కోసం ఏర్పా టు చేసిన ప్రత్యేక గస్తీ వాహనాలను ప్రారంభించారు. ఓ వాహనాన్ని ఆయనే స్వయంగా నడిపారు. అనంతరం మాట్లా డుతూ రాష్ట్రంలో ఏ మహిళా భయంతో జీవించకూడదని.. సురక్షితంగా ఉన్నామ నే భావనతో బయటకు రావాలని అన్నా రు. స్త్రీలపై వేధింపులు కేవలం శాంతిభ ద్రతల సమస్య మాత్రమే కాదని.. మొత్తం సమాజానికి సంబంధించిన సమస్యని విజయ్ పేర్కొన్నారు.



# పాక్ కాల్పుల్లో కల్లోలం

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పాకిస్థాన్ నుంచి విముక్తి కల్పించాలని, ఆర్థిక సమస్యలకు పరి ష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ భారీ సంఖ్యలో ప్రజలు నిర్వ హించిన నిరసనలపై భద్రతా దళాలు కాల్పులకు దిగినట్లు సమా చారం వెలువడింది. ఈ ఘటనలో సుమారు 30 మంది ప్రాణాలు కోల్పోయినట్లు, మరో 200 మందికి పైగా గాయపడినట్లు స్థానిక వర్గాలు వెల్లడించాయి. (మిగతా 2వ పేజీలో)



# ఇందిరమ్మ ఇళ్లకు ప్రాధాన్యం

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అనేక కీలక పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పేద కుటుంబాలకు గృహ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.



# పశ్చిమాసియా ఉద్రిక్తతలు

## కువైట్ పాలకులకు మోదీ ఫోన్

దిల్లీ : పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ప్రధాని మోదీకువైట్ పాలకులకు ఫోన్ చేశారు. కువైట్ యువరాజు (అమీర్) షేక్ మెషల్ అల్ అహ్మద్ అల్ జబీర్ అల్ సబాతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆ దేశంపై ఇరాన్ చేసిన దాడులను ఖండించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరగడంపై మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారని.. కువైట్ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతపై జరుగుతున్న దాడులను భారత్ తీవ్రంగా ఖండిస్తోందని ప్రధానమంత్రి కార్యాలయం ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఇటీవల కువైట్, బహ్రెయిన్‌లోని పలు ప్రాంతాలపై ఇరాన్ డ్రోన్ దాడులకు పాల్పడింది.

# మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)



అదనంగా ఈ బస్సులు అందుబాటులోకి రానున్నాయని చెప్పా రు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సికి ంద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన మహిళా వారోత్సవాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.మహిళా సంఘాల యాజమాన్యంలో కొనుగోలు చేసిన 553 బస్సులను టీజీఎస్‌ఆర్టీసీకి అప్పగించే కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు దానసరి అనసూయ సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.ప్రస్తుతం స్వయం సహా యక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నార ని, ఆ సంఖ్యను కోటి మందికి పెంచాలని పిలుపునిచ్చారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దా లనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలి పారు.మహిళలకు ఉపాధి, ఆదాయ వనరులు కల్పించేందుకు ఆర్టీ సీ బస్సులు, మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, స్త్రీ శక్తి భవనాల నిర్వహణ బాధ్యతలను అప్పగిస్తున్నామని చెప్పారు. జిల్లాల వారీగా కార్పొరేట్ స్థాయిలో మహిళా శక్తి భవనాలు ఏర్పా టు చేసి వ్యాపార అవకాశాలను విస్తరించనున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగంలో కూడా మహిళా సంఘాలు కీలక పాత్రపో షించాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులకు పంటల మార్పి డి, పప్పుధాన్యాలు,పండ్ల తోటలు, కూరగాయల సాగుపై అవగాహ న కల్పించాలని కోరారు. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం రూ.2,400 కోట్లతో అంతర్జాతీయ పండ్ల మార్కెట్‌ను ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ఇప్పటికే రూ.10,700 కోట్లకు పైగా ఆర్టీసీకి చెల్లించిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు రూ.61 వేల కోట్ల బ్యాంకు అనుసంధాన రుణాలు అందించడంతో పాటు సున్నా వడ్డీ పథకం కింద రూ.2 వేల కోట్లను బ్యాంకులకు చెల్లించామని వెల్లడించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు, సమాఖ్యలకు వివిధ పథకాల కింద చెక్కులను ముఖ్యమంత్రి అందజేశారు.

# ఐరాసలో భారత్ హెచ్చరిక

న్యూయార్క్, జూన్ 9



ఐక్యరాజ్యసమితి వేదికగా పాకిస్థాన్‌పై భారత్ మరోసారి తీవ్ర స్థాయిలో విమ ర్శలు గుప్పించింది.ఆఫ్ఘనిస్థాన్ భూభాగంపై పాకిస్థాన్ సైన్యం జరిపిన వైమానిక దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడులు ఆఫ్ఘనిస్థాన్ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించే చర్యలని, ప్రాంతీయ శాంతి భద్రతలకు ముప్పుగా మారుతున్నాయని భారత్ స్పష్టం చేసింది. ఐరాస సర్వసభ్య సమావేశంలో భారత శాశ్వత ప్రతినిధి హరీశ్ పర్వతనేని ఈ వ్యాఖ్యలు చేశారు. ఆఫ్ఘనిస్థాన్‌లో అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని భారత్ ఆవేదన వ్యక్తం చేసింది. ముఖ్యంగా పౌర ప్రాంతాలపై జరిగే దాడులు అంతర్జాతీయ మానవతా సూత్రాలకు విరుద్ధమని పేర్కొంది. యుద్ధాలు, ఘర్షణల సమయంలో సాధారణ ప్రజల ప్రాణాలు కాపాడటం ప్రతి దేశం బాధ్యత అని భారత్ గుర్తుచేసింది.

ఆఫ్ఘనిస్థాన్‌లోని ఐక్యరాజ్యసమితి సహాయ మిషన్ విడుదల చేసిన నివేదికలను హరీశ్ పర్వతనేని ప్రస్తావించారు. ఈ ఏడాది తొలి మూడు నెలల్లోనే వందలాది మంది పౌరులు మరణించగా, మరెందరో గాయపడినట్లు నివేదికలు వెల్లడించాయని చెప్పారు. పవిత్ర రంజాన్ మాసంలో జరిగిన దాడుల్లో అధిక సంఖ్యలో పౌరులు ప్రాణాలు కోల్పోవడం మరింత ఆందోళనకరమని పేర్కొన్నారు. ఐరాస నివేదికల విశ్వసనీయతను పాకిస్థాన్ ప్రశ్నించడాన్ని భారత్ తీవ్రంగా తప్పుబట్టింది. అంతర్జాతీయ సంస్థలు రూపొందించిన నివేదికలను తమకు అనుకూలంగా ఉన్నప్పుడు మాత్రమే అంగీకరించడం సరైన విధానం కాదని వ్యాఖ్యానించింది. బహుళపక్ష వ్యవస్థలపై గౌరవం అంటే వాటి నిర్ణయాలు, నివేదికలను సమగ్రంగా పరిగణించడమేనని భారత్ స్పష్టం చేసింది. ఆఫ్ఘనిస్థాన్‌లో శాంతి, స్థిరత్వం నెలకొల్పేందుకు ఐక్యరాజ్యసమితి సహాయ మిషన్ చేస్తున్న కృషికి భారత్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. అంతర్జాతీయ చట్టాలను ప్రతి దేశం గౌరవించాలని, ముఖ్యంగా మానవతా చట్టాలను కచ్చితంగా పాటించాలని భారత్ పునరుద్ఘాటించింది. పౌరుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఐరాస ప్రధాన కార్యదర్శి చేసిన పిలుపుకు కూడా భారత్ మద్దతు తెలిపింది. దాడులపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని భారత్ కోరింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొంది. హింస, వైమానిక దాడులు సమస్యలకు పరిష్కారం కాదని, సంభాషణలు, శాంతియుత మార్గాల ద్వారానే ప్రాంతీయ స్థిరత్వం సాధ్యమవుతుందని భారత్ ఐరాస వేదికగా స్పష్టం చేసింది.

# పాక్ కాల్పుల్లో కల్లోలం

(మొదటి పేజీ తరువాయి)

రావల్‌కోట్, బింబేర్, ముజఫరాబాద్ ప్రాంతాల్లో నిరస నలు తీవ్రరూపం దాల్చాయి.వేలాది మంది ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. నిరస నలను అణచివేయడానికి భద్రతా దళాలు భారీగా మోహరించాయి.పరిస్థితి అదుపు తప్పడంతో కాల్పులు జరిపి నట్లు తెలుస్తోంది.దీంతో ఆయా ప్రాంతాల్లో భయాందోళన లు నెలకొన్నాయి.కాల్పులతో పాటు భద్రతా దళాలు కన్నీటి గ్యాస్‌ను కూడా ప్రయోగించాయి. నిరసనకారులను చెదరగొట్టేందుకు చేపట్టిన చర్యలు మరింత ఉద్రిక్తతకు దారితీశాయి. పలుచోట్ల ప్రజలు, భద్రతా సిబ్బంది మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నట్లు సమాచారం. గాయపడిన వారిని సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నా రు. జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు ఈ నిరసనలు నిర్వహించబడ్డాయి. ప్రాంతంలో నెలకొన్న ఆర్థిక, రాజకీయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కమిటీ డిమాండ్ చేసింది. ప్రజల హక్కులను కాపాడాలని, ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆందోళన కారులు కోరుతున్నారు.వారిని చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించగా ఉద్రిక్తత పెరిగింది. ఆ సమయంలో కొందరు వ్యక్తులు స్వయంచాలక తుపాకులు, పెట్రో లు బాంబులు ఉపయోగించినట్లు భద్రతా వర్గాలు పేర్కొం టున్నాయి.దీంతో పరిస్థితి మరింత విషమించింది. ఇదిలా ఉండగా జూలై 27న జరగనున్న ప్రాంతీయ ఎన్నికలపై కూడా వివాదం చెలరేగింది.

# ఇందిరమ్మ ఇళ్లకు ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించుకునే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ పథకం పేదల జీవితాల్లో స్థిరత్వం తీసుకువస్తుందని పేర్కొన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గానికి నాలుగు వేల ఐదు వందల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఈ నిర్ణయం వల్ల వేలాది పేద కుటుంబాల సొంతింటి కల నెరవేరనుందని అన్నారు. విద్యా రంగ అభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు యంగ్ ఇండియా పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ పాఠశాలలు భవిష్యత్తులో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా కేంద్రాలుగా అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునేలా ఆధునిక విద్యా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాభివృద్ధికి అవసరమైన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ప్రజా సంక్షేమం, విద్య, వ్యవసాయం, గృహ నిర్మాణం వంటి అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధిని సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.

# ఎఫ్టీసీసీఐ పురస్కారాల వేడుక

హైదరాబాద్, జూన్ 9




హైదరాబాద్‌లో నిర్వహించిన ఎఫ్టీసీసీఐ ఎక్సలెన్స్ అవార్డ్స్--2026 కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, సమాచార సాంకేతిక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, పరిశ్రమల నాయకుల విజయాలను అభినందించారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధి, పారిశ్రామిక పురోగతిలో వ్యాపారవేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. తమ సృజనాత్మక ఆలోచనలు, వినూత్న ఆవిష్కరణల ద్వారా రాష్ట్ర అభివృద్ధికి వారు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఈ విజయాలు యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలు, ఆవిష్కరణలు, పెట్టుబడులు, ఉపాధి కల్పనకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించేందుకు కట్టుబడి ఉందని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందితేనే ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని, యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. పెట్టుబడిదారులకు అనుకూల విధానాలు, పారదర్శక పాలన, ఆధునిక మౌలిక సదుపాయాలతో తెలంగాణ దేశంలోనే ప్రముఖ వ్యాపార గమ్యస్థానంగా కొనసాగుతోందని మంత్రి తెలిపారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని రకాల సహకారాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు.ఎఫ్టీసీసీఐ సంస్థ పరిశ్రమలు, వ్యాపార రంగాల్లో విశిష్ట ప్రతిభను గుర్తించి పురస్కారాలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడంతో పాటు మరింత మంది యువ పారిశ్రామికవేత్తలను తయారు చేయడంలో దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు మంత్రి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా తెలంగాణ అభివృద్ధి, సమృద్ధికి పరిశ్రమల రంగం మరింతగా తోడ్పడాలని ఆకాంక్షించారు. ప్రతిభను గుర్తిస్తూ, అభివృద్ధికి ప్రేరణనిచ్చే కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎఫ్టీసీసీఐ సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# సైబరాబాద్‌లో కుండపోత

(మొదటి పేజీ తరువాయి)

గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీ ప్రాంతాల్లో భారీ వర్షం కారణంగా రహదారులపై వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోయా యి.ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ రద్దీ ఏర్పడి వాహనాల రాక పోకలు నెమ్మదించాయి. పలుచోట్ల కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయిన పరిస్థితి కనిపించింది. జూబ్లీహిల్స్, బంజారాహి ల్స్, ఫిల్మ్‌నగర్ ప్రాంతాల్లో కూడా భారీ వర్షం కురవడంతో రోడ్లపై నీరు నిలిచింది.వర్షం తీవ్రత కారణంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆకస్మికంగా వర్షం కురవడంతో ప్రజలు ఆశ్రయం కోసం పరుగులు తీశారు. కార్యాలయాల సమయం కావడంతో ఐటీ కారిడార్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమైంది.ఉద్యోగులు తమ గమ్యస్థా నాలకు చేరుకోవడానికి ఎక్కువ సమయం పట్టింది.

ట్రాఫిక్ పోలీసులు వాహనాల రాకపోకలను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.పలు ప్రాంతాల్లో రహదారులపై నీరు నిలవ డంతో వాహనాల వేగం తగ్గిపోయింది.కొన్ని లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వలు కనిపించగా, మున్సిపల్ సిబ్బంది అప్రమత్తమై పరిస్థితిని పర్యవేక్షించారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించేందుకు బృందాలను సిద్ధంగా ఉంచారు. వాతావరణ శాఖ సూచనల మేరకు నగరంలో మరో కొన్ని గంటల పాటు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అవసరం లేకుంటే ప్రజలు బయటకు రావద్దని, వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని సూచించారు.



# మహిళలకు ఇంటి వద్దే ఉపాధి

(మొదటి పేజీ తరువాయి)

తండాల్లో శిక్షణ పూర్తి చేశారు. ప్రాజెక్టు అధికారిణి డాక్టర్ మల్లిక, అసోసియేట్ డాక్టర్ దత్తేశ్, ఇతర అధికారులు వీరేంద్రగోపి, రమేశ్, అశోక్ తదితరులు సర్వే చేశారు. ఎంపిక చేసిన కుటుంబాలకు ఉచితంగా ఇనుప జాలీ, కోడిపిల్లలు ఇస్తున్నారు. ఒక్కో కుటుంబం కోసం రూ.6 వేలు ఖర్చు చేసి జాలీలు తయారు చేయించారు. 15 కోడి పిల్లలను అందిస్తున్నారు. ఆరు వారాల కోడి పిల్ల ఒక్కొక్కటి రూ.300 ఖరీదు చేస్తుంది. కోడిపెట్ట వారానికి 4-5 చొప్పున గుడ్లను పెడుతుంది. పుంజులు మాత్రం నాలుగు నెలల తర్వాత మాంసానికి అమ్ముకోవచ్చు. దాణా, వ్యాక్సిన్ కిట్లు ఇస్తారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రాలు, పశుసంవర్ధక శాఖ అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చు. పెరటి కోళ్ల పెంపకంతో నెలవారీ ఆదాయాన్ని ఇంటి వద్ద ఉంటూనే పొందవచ్చని ప్రాజెక్టు అసోసియేట్ వైద్యుడు దత్తేశ్ తెలిపారు. కుటుంబాలకు ఆసరాగా ఉంటుందని చెప్పారు. తమ బృందం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందన్నారు.

# యమునా ప్రక్షాళనపై సమీక్ష

యమునా నదిని పూర్తిగా పరిశుభ్రంగా మార్చడం ప్రధాని నరేంద్ర మోదీ నాయ కత్వంలోని ప్రభుత్వ సంకల్పమని పేర్కొంటూ, ఆ లక్ష్యాన్ని త్వరితగతిన సాధిం చేందుకు అన్ని వర్గాలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. యమునా పరిరక్షణకు ఢిల్లీ, హర్యానా, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలు సంబంధిత కేంద్ర శాఖలతో కలిసి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక ప్రకారం పనిచేయాలని అమిత్ షా సూచించారు. విడివిడిగా కాకుండా సమన్వయ భావంతో ముందుకు సాగితేనే ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొ న్నారు.యమునా నదిలో పర్యావరణ ప్రమాణాలకు అను గుణంగా నీటి ప్రవాహాన్ని కొనసాగించే బాధ్యత మూడు రాష్ట్రాలు కలిసి నిర్వర్తించాలని ఆదేశించారు.నదిలోకి చేరుతున్న కాలుష్యాన్ని అరికట్టేందుకు పలు కీలక నిర్ణ యాలు తీసుకున్నారు. ఢిల్లీలోని పాడి పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలు యమునాలో కలవకుండా చూడటానికి ఢిల్లీ మున్సిపల్ సంస్థ, జాతీయ పాల అభివృద్ధి సంస్థ మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు వెల్లడిం చారు. పశువుల పేడను నేరుగా వాయువు, సేంద్రియ ఎరువుల తయారీ కేంద్రాలకు తరలించే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.యమునా ఒడ్డున పేరుకుపోతు న్న వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించే ప్రణాళికను కూడా సమావేశంలో చర్చించారు.



జ్యోతి శ్వేత

సంపాదకీయం

బుధవారం 10-6-2026

# ట్రంప్‌కు వీసా దెబ్బ!

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మహాశయుడికి ఎదురుగాలి వీస్తోంది. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతూనే ఉన్నాయి. ఇప్పటికే ఇరాన్‌పై యుద్ధం చేయడాన్ని అమెరికా పౌరులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలిపారు. ఇక ప్రపంచమంతా కూడా ట్రంప్ యుద్ధ పిపాసపై మండిపడుతోంది. అనేక దేశాలు ఆర్థిక సంక్షోభంలో పడ్డాయి. ఇంధనం దొరక్క అనేక దేశాలు అల్లాడి పోతున్నాయి. ఈ తరుణంలో ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. తాజాగా విదేశీ వృత్తి నిపుణుల హెచ్1బీ వీసాలకు ట్రంప్ సర్కార్ విధించిన లక్ష డాలర్ల ఫీజు  చట్టవిరుద్ధమంటూ అమెరికాలోని బోస్టన్ ఫెడరల్ కోర్టు ఇచ్చిన తీర్పుతో అనేక కంపెనీలకు ఊరట లభించినట్లయ్యింది. దీనిపై ప్రవాస భారతీయ సంఘాలు, డెమోక్రాట్లతో పాటు ట్రంప్ సొంత పార్టీ అయిన రిపబ్లికన్ నేతలూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరి ఈ పరిణామాలు వీసాల జారీపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయన్న చర్చ జరుగుతోంది. అలాగే ఈ తీర్పుతో భారతీయులకు ప్రయోజనం ఎంతన్నది కూడా చర్చిస్తున్నారు. అమెరికా హెచ్-1బీ అనేది.. నాన్ ఇమిగ్రెంట్ వీసా. ప్రధానంగా ప్రత్యేక వృత్తుల్లో సాంకేతిక నైపుణ్యమున్న విదేశీయులను ఉద్యోగాల్లో నియమించుకోవటానికి యూఎస్ కంపెనీలను ఇది అనుమతిస్తుంది. అగ్రరాజ్యం ఏటా 65వేల మందికి ఈ వీసాలను జారీ చేస్తుంది. దీంతోపాటు అక్కడే మాస్టర్స్ చేసిన మరో 20వేల మందికి ఇవ్వాలనే నిబంధన ఉంది. అంటే మొత్తంగా ఏటా 85వేల హెచ్-1బీ వీసాలు జారీ అవుతుంటాయి. ఈ వీసాలు పొందినవారిలో దాదాపు 70శాతం మంది భారతీయులే ఉంటున్నారు. ఆ తర్వాత చైనా రెండో స్థానంలో ఉంది. సాధారణంగా వీసాల కోసం అయ్యే ఖర్చును కంపెనీలు భరిస్తాయి. గతంలో ఇందుకోసం 2 వేల నుంచి 5 వేల డాలర్ల వరకూ ఖర్చు కాగా.. గతేడాది సెప్టెంబరులో ఈ వీసా ఫీజును ట్రంప్ ఏకంగా లక్ష డాలర్లకు పెంచేసారు.  విదేశీ ఉద్యోగులపై ఆధారపడకుండా కంపెనీలు అమెరికన్లను నియమించుకోవాలనే ఉద్దేశంతో ఈ ఫీజును పెంచారు. దీంతో భారతీయులపై పెను ప్రభావమే పడింది. ఈ స్థాయిలో ఫీజును భరించలేక చాలా కంపెనీలు హెచ్-1బీ నియామకాలను తగ్గించాయి. ఈ ఫీజును సవాల్ చేస్తూ పలు న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే హెచ్-1బీ వీసా ఫీజులపై విచారణ జరిపిన బోస్టన్‌లోని ఫెడరల్ కోర్టు.. అమెరికా కాంగ్రెస్ ఆమోదం తెలపనందున దానిని చట్టవిరుద్ధ పన్నుగా పరిగణిస్తున్నామని స్పష్టం చేసింది. ఈ ఫీజు చెల్లబోదంటూ కీలక తీర్పు వెలువరించింది. దీంతో అమెరికా కంపెనీలపై తక్షణ ఆర్థికభారం తగ్గినట్లయ్యింది.

అయితే, తీర్పు నేపథ్యంలో ఈ ఫీజును పూర్తిగా ఎత్తివేస్తారా? అంటే కాదనే సమాధానమే వినిపిస్తోంది. బోస్టన్ కోర్టు తీర్పును ఉన్నత న్యాయస్థానాల్లో అప్పీల్ చేస్తామని వైట్‌హౌస్ వర్గాలు సూచనప్రాయంగా వెల్లడించాయి. అదే జరిగితే.. మరికొన్ని నెలల పాటు ఈ అంశం న్యాయస్థానాల్లో మగ్గనుంది. గతంలో కింది కోర్టు ఇచ్చిన తీర్పును ట్రంప్ సర్కారు అప్పీల్ చేసి గెలిచిన సందర్భాలూ ఉన్నాయి. దీన్నిబట్టి చూస్తే.. ఫీజు భారం నుంచి కంపెనీలకు పూర్తి మినహాయింపు దక్కనట్టే..! ఈ తీర్పు వల్ల ఏటా ఇచ్చే హెచ్-1బీ కోటాలో ఎలాంటి మార్పు ఉండదు. వీసా వస్తుందన్న గ్యారెంటీ కూడా లేదు. కాకపోతే.. ప్రస్తుతానికి ఫీజు భారం తగ్గడంతో ఈ అవకాశాన్ని అమెరికా కంపెనీలు సద్వినియోగం చేసుకునే వీలుంది. ఇప్పటికే వృత్తి నిపుణుల కొరతతో సతమతమవుతున్న కంపెనీలు.. మళ్లీ విదేశీ ఉద్యోగుల నియామకాలు పెంచుకునే వీలుంది. సాధారణంగా వీరిలో అత్యధిక అవకాశాలు భారతీయులకే దక్కుతాయి కాబట్టి.. మనవాళ్లకు కొంతమేర ఉపశమనం లభించినట్లేనని వృత్తి నిపుణులు భావిస్తున్నారు. అయితే అనేక వివాదాస్పద నిర్ణయాలతో ట్రంప్ ప్రజలను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారు. ఈ వీసా నిబంధనల కారణంగా అమెరికాకు వచ్చే వృత్తి నిపుణులకు కొరత ఏర్పడింది.  ఈ క్రమంలో  హెచ్-1బీ వీసా ఫీజుపై ట్రంప్ నిర్ణయాన్ని కొట్టివేస్తూ.. ఫెడరల్ కోర్టు ఇచ్చిన తీర్పుపై అమెరికా లోని ప్రవాస భారతీయ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం చట్టవిరుద్ధమని కోర్టు స్పష్టం చేసింది. ఫౌండేషన్ ఫర్ ఇండియా అండ్ ఇండియన్ డయాస్పోరా స్టడీస్ కి చెందిన చీఫ్ స్పందించారు. హెచ్-1బీ వీసా రుసుముపై ఫెడరల్ కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ ఆధారిత వలసల వ్యవస్థపై స్థిరత్వాన్ని ఇది తిరిగి తీసుకొస్తుందన్నారు.

అమెరికాలో సాంకేతిక, ఆరోగ్య సంరక్షణ, అధునాతన తయారీ రంగాల వృద్ధికి ప్రపంచంలోని ప్రతిభావంతులు అవసరమని ఇక్కడి నిపుణులు అభిప్రయాపడ్డారు. విధానపరమైన మార్పులు, చట్టబద్ధమైన అధికారం, ఆర్థిక గణాంకాలపై ఆధారపడి ఉండాలని అభిప్రాయపడ్డారు. ఇండియాస్పోరా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజీవ్ జోషిపురా కోర్టు తీర్పుపై హర్షాతిరేకాలు తెలియజేశారు. అయితే, ట్రంప్ యంత్రాంగం ఈ విషయాన్ని ఇంతటితో ముగుస్తుందా.. లేదా అనే దానిపై అనుమానం వ్యక్తంచేశారు. ట్రంప్ యంత్రాంగానికి, న్యాయవ్యవస్థలకు మధ్య ఇటీవల జరిగిన పలు వివాదాలను ప్రస్తావించారు. చట్టానికి విరుద్ధంగా.. విధానపరమైన అంశాలతో అమెరికా ప్రభుత్వం హెచ్-1బీ వీసాదారుల కు మరిన్ని అడ్డంకులు సృష్టించవచ్చని హెచ్చరించారు. హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ గతేడాది సెప్టెంబరులో ట్రంప్ తీసుకొన్న నిర్ణయం సంచలనం సృష్టించింది. ట్రంప్ నిర్ణయాన్ని యూఎస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తో సహా పలు డెమోక్రటిక్ రాష్ట్రాలు కోర్టులో సవాల్ చేశాయి. ఈక్రమంలో బోస్టన్‌లోని ఫెడరల్ కోర్టు ట్రంప్ నిర్ణయం చట్టవిరుద్ధమైనదని ప్రకటించింది. అమెరికా కాంగ్రెస్ ఆమోదం లేకుండా అధ్యక్షుడు మాత్రమే దీనిపై నిర్ణయం తీసుకోలేరని స్పష్టం చేసింది. అయితే, ఈ తీర్పుపై ట్రంప్ యంత్రాంగం అప్పీల్ చేయనున్నట్లు తెలుస్తోంది.



# మహిళా సాధికారత దిశగా ముందడుగు

**సూర్యాపేట జిల్లాకు 23**

**ఆర్టీసీ బస్సులు పంపిణీ**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట జూన్ 9**

మహిళా అభ్యున్నతి, ఆర్థిక సాధికారత ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి పథకం సరికొత్త మైలురాయిని అందుకుంది.  ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల  మహిళలకు ఆర్టీసీ బస్సులను పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 553 బస్సులను కేటాయించగా, సూర్యాపేట జిల్లాకు 23 బస్సులను ప్రభుత్వం పంపిణీ చేసింది. స్వయం సహాయక సంఘాల మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ బస్సుల నిర్వహణ బాధ్యతలను మహిళా సమాఖ్యలకు అప్పగిస్తోంది.  ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం రూ. 828 లక్షలను మంజూరు చేసింది.  ప్రతి మండల సమాఖ్యకు రూ. 36 లక్షల చొప్పున నిధులను కేటాయించారు. ఈ బస్సుల నిర్వహణ ద్వారా ప్రతి మండల సమాఖ్యకు నెలకు రూ. 69,468 ఆదాయం సమకూరనుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళా సంఘాలకు నేరుగా రవాణా రంగంలో భాగస్వామ్యం కల్పించడంపై జిల్లా మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ బస్సుల ఈ పథకం మహిళలను ఆర్థికంగా మరింత బలోపేతం చేస్తుందని  ఆశాభావం వ్యక్తం చేశారు.



# సూర్యాపేట జిల్లాలో ఘనంగా మొబైల్ రికవరీ మేళా

**102 ఫోన్లను**

**బాధితులకు అందజేసిన ఎస్పీ**

**సూర్యాపేట, జూన్ 09,**


సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన 'మొబైల్ రికవరీ మేళా'లో సుమారు 20 లక్షల రూపాయల విలువైన 102 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ బాధితులకు అందజేశారు. గడిచిన ఏడాది కాలంలోనే జిల్లా పోలీసులు సుమారు 1,744 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి యజమానులకు అప్పగించడం విశేషం.

ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ, మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడం వల్ల కేవలం ఫోన్ మాత్రమే కాకుండా, అందులో ఉండే వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ అకౌంట్స్, పాస్‌వర్డ్‌లు సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సైబర్ నేరగాళ్లు ఫోన్లను చోరీ చేసి, వీక్ పాస్‌వర్డ్‌లను బ్రేక్ చేస్తూ బ్యాంక్ ఖాతాల నుండి డబ్బులు కాజేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యాశకు పోవద్దు: తక్కువ వడ్డీకి లోన్లు, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు, బహుమతులు వంటి ప్రలోభాలకు గురి కావద్దు. అలాగే, 'డిజిటల్ అరెస్ట్' పేరుతో వచ్చే ఫోన్ కాల్స్ నమ్మవద్దని, ఇవి పూర్తిగా అబద్ధమని స్పష్టం చేశారు.

**CEIR** పోర్టల్: ఫోన్ పోగొట్టుకున్నా లేదా చోరీకి గురైనా వెంటనే **CEIR** పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేసి, మొబైల్‌ను బ్లాక్ చేయాలని, అనంతరం మీ-సేవా ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

**ప్రతి పౌరుడూ ఒక 'యూనిఫాం లేని పోలీస్':**

సమాజంలో మంచిని సమర్థించాలని, చెడును ప్రశ్నించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. తమ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా జరుగుతుంటే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారాన్ని ఇచ్చేవారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. పిల్లలకు చిన్నప్పటి నుండే కష్టపడే తత్వాన్ని, వృత్తుల పట్ల గౌరవాన్ని నేర్పించాలని ఆయన సూచించారు. పోలీసుల సాంకేతిక నైపుణ్యంతో తమ ఫోన్లు తిరిగి దొరకడంతో బాధితులు హర్షం వ్యక్తం చేస్తూ, పోలీసు శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఐటీ కోర్ సిబ్బంది, సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.





# జూలై 5న 'రాజ్యాధికార సమరభేరి'ని విజయవంతం చేయండి

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ భువనగిరి జిల్లా సన్నాహక సమావేశం**

**పార్టీ జిల్లా ఎస్టీ సెల్, మండల కమిటీల నూతన నియామకాలు**

**భువనగిరి, జూన్ 09**

రాబోయే జూలై 5వ తేదీన భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న "రాజ్యాధికార సమరభేరి" సభను భారీ ఎత్తున జనసమీకరణ చేసి విజయవంతం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ పిలుపునిచ్చింది. భువనగిరి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జిల్లా అధ్యక్షుడు కోమటిశెట్టి నరసింహులు ఆధ్వర్యంలో కీలక సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ (ఖమ్మం, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల ఇన్చార్జ్) బందారపు నర్సయ్య గౌడ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజ, స్టేట్ సెక్రెటరీ కొమ్ముల ప్రవీణ్ రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాబోయే సమరభేరి సభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త ప్రతిష్ఠాత్మకంగా నిరంతరం శ్రమించాలని సూచించారు.

**నూతన బాధ్యతల అప్పగింత:**

అనంతరం పార్టీలో నూతనంగా చేరిన పలువురికి నాయకులు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం కోసం భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులుగా రవీంద్ర నాయక్, భువనగిరి మండల అధ్యక్షులుగా బాలస్వామి, జనరల్ సెక్రటరీగా గోద కార్తీక్ గౌడ్‌లను నియమిస్తూ వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులకు పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## గవర్నర్‌ను కలిసిన ఇస్కాన్ ప్రతినిధులు

హైదరాబాద్, జూన్ 9

తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లాను ఇస్కాన్ హైదరాబాద్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. లోక్ భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో ఇస్కాన్ హైదరాబాద్ కార్యదర్శి, ప్రధాన నిర్వాహకుడు శంభు వైష్ణవ దాస్ గవర్నర్‌ను కలిసి సంస్థ చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక విలువల ప్రచారం, యువతలో నైతిక చైతన్యం పెంపు, సమాజ సేవా కార్యక్రమాల ప్రాధాన్యంపై ఇస్కాన్ ప్రతినిధులు గవర్నర్‌తో చర్చించారు. సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడే కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలనే అంశం సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. ఇస్కాన్ సంస్థ చేపడుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు, విద్యా సేవలు, అన్నదాన కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై గవర్నర్ ఆసక్తిగా వివరాలు తెలుసుకున్నారు. సమాజంలో మానవతా విలువలను పెంపొందించే కార్యక్రమాలు మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.



## ఆర్అండ్‌బీ ఈఎన్‌సీ ఇంట్లో ఏసీబీ సోదాలు

హైదరాబాద్, జూన్ 9

ఆర్అండ్‌బీ శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ మోహన్ నాయక్ నివాసంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు నిర్వహించిన సోదాల్లో భారీ మొత్తంలో ఆస్తులు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ప్రాథమిక అంచనాల ప్రకారం దాదాపు రెండు వందల కోట్ల రూపాయల విలువైన ఆస్తులను అధికారులు గుర్తించినట్లు తెలిసింది. సోదాల సందర్భంగా మోహన్ నాయక్ నివాసంలో అరవై లక్షల రూపాయల నగదుతో పాటు సుమారు రెండున్నర కిలోల బంగారు ఆభరణాలను అధికారులు గుర్తించినట్లు సమాచారం. నగదు, బంగారంతో పాటు పలు కీలక ఆస్తులకు సంబంధించిన పత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పలు స్థలాలు, ప్లాట్లు, విలాసవంతమైన విల్లాలు, అపార్ట్‌మెంట్లు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించినట్లు సమాచారం.



## బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి విచారణకు హాజరు

కర్నూలు, జూన్ 9

తనపై నమోదైన కేసుకు సంబంధించి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మంగళవారం కర్నూలు త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ఫిర్యాదు మేరకు నమోదైన కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు ఆయనను విచారణకు పిలిచినట్లు సమాచారం. గత మే 14న మంత్రి టీజీ భరత్ కోట్ల రూపాయల ముడుపులు తీసుకున్నారంటూ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలు తన పరువుకు భంగం కలిగించాయని పేర్కొంటూ మంత్రి టీజీ భరత్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంత్రి ఫిర్యాదు ఆధారంగా త్రీటౌన్ పోలీసులు క్రిమినల్ కేసుతో పాటు పరువు నష్టం దావాకు సంబంధించిన కేసును నమోదు చేశారు. అనంతరం కేసు దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు సంబంధిత వివరాలను సేకరిస్తున్నారు. దర్యాప్తు ప్రక్రియలో భాగంగా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి చట్టపరమైన నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. ఆ నోటీసుల మేరకు ఆయన పోలీస్ స్టేషన్‌కు హాజరై అధికారులకు సహకరించినట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించిన పలు అంశాలపై పోలీసులు వివరణ కోరినట్లు తెలుస్తోంది. విచారణలో లభించే ఆధారాలు, వాంగ్మూలాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం. కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉన్నందున అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతోందని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి.

# ఎఫ్‌టీసీసీఐ పురస్కారాల వేడుక

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్, జూన్ 9



హైదరాబాద్‌లో నిర్వహించిన ఎఫ్‌టీసీసీఐ ఎక్సలెన్స్ అవార్డ్స్--2026 కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, సమాచార సాంకేతిక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, పరిశ్రమల నాయకుల విజయాలను అభినందించారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధి, పారిశ్రామిక పురోగతిలో వ్యాపారవేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. తమ సృజనాత్మక ఆలోచనలు, వినూత్న ఆవిష్కరణల ద్వారా రాష్ట్ర అభివృద్ధికి వారు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఈ విజయాలు యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలు, ఆవిష్కర ణలు, పెట్టుబడులు, ఉపాధి కల్పనకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించేందుకు కట్టుబడి ఉందని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందితేనే ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని, యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. పెట్టుబడిదారులకు అనుకూల విధానాలు, పారదర్శక పాలన, ఆధునిక మౌలిక సదుపాయాలతో తెలంగాణ దేశంలోనే ప్రముఖ వ్యాపార గమ్యస్థానంగా కొనసాగుతోందని మంత్రి తెలి పారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని రకాల సహకారాన్ని ప్రభుత్వం అంది స్తోంద న్నారు. ఎఫ్‌టీసీసీఐ సంస్థ పరిశ్రమలు, వ్యాపా ర రంగాల్లో విశిష్ట ప్రతిభను గుర్తించి పుర స్కారాలు అందించడం అభినంద నీయ మని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమా లు నూత న ఆవిష్కరణలను ప్రోత్సహించడంతో పాటు మరిం త మంది యువ పారిశ్రామి కవే త్తలను తయారు చేయడంలో దోహదపడతాయని అన్నారు. ఈ సంద ర్భంగా అవార్డు గ్రహీతలకు మంత్రి అభినం దనలు తెలియ జేశారు. భవిష్యత్తులో కూడా తెలం గాణ అభివృద్ధి, సమృద్ధికి పరిశ్రమల రంగం మరిం తగా తోడ్పడా లని ఆకాంక్షించారు.

# మైనార్టీ యువతకు ఉద్యోగావకాశాలు

హైదరాబాద్, జూన్ 9



తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మైనార్టీ సంక్షేమ శాఖ, తెలంగాణ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నాంపల్లిలోని రెడ్ రోజ్ ప్యాలెస్‌లో మెగా జాబ్ మేళా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండేళ్లలో మైనార్టీల అభివృద్ధి కోసం అనేక కీలక కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిష్కరిస్తూ మైనార్టీ వర్గాలకు ఉపాధి, అభివృద్ధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దాదాపు లక్ష ఉద్యోగ అవకాశాలను సృష్టించే దిశగా చర్యలు తీసుకుంటోందని మంత్రి వెల్లడించారు. మైనార్టీ సంక్షేమ శాఖ, తెలంగాణ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ సమన్వయంతో యువతను ఉద్యోగ అవకాశాలకు అనుసంధానం చేసే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఉద్యోగ నియామక పత్రాలు అందించడం మాత్రమే కాకుండా, ఎంపికైన అభ్యర్థులు ఉద్యోగాల్లో చేరే వరకు పర్యవేక్షణ కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు సహా అన్ని మైనార్టీ వర్గాల యువతకు సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అజారుద్దీన్ పేర్కొన్నారు. నిరుద్యోగ యువత విద్య, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. తెలంగాణ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాలో యాభైకి పైగా ప్రముఖ సంస్థలు పాల్గొని వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాయి. లాజిస్టిక్స్, ఈ-కామర్స్, రిటైల్, హాస్పిటాలిటీ, తయారీ పరిశ్రమలు, ఆటోమొబైల్, నిర్మాణ రంగం, సమాచార సాంకేతిక సేవలు, ఔషధ రంగం, ఆరోగ్య సేవలు, వాణిజ్య నిర్వహణ వంటి విభాగాల్లో నియామక ప్రక్రియలు నిర్వహించారు. ఇరవైకి పైగా శిక్షణా సంస్థలు కూడా తమ సేవలను ప్రదర్శించాయి.

# సంగారెడ్డి అభివృద్ధిపై సమీక్ష


సంగారెడ్డి, జూన్ 9



సంగారెడ్డి జిల్లా అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలు, వివిధ శాఖల పనితీరుపై సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రులు దామోద ర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథులుగా హాజరై జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. జిల్లాలో విద్య, వైద్య రంగాల పనితీరు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, మున్సిపల్ సేవలు, వ్యవసాయ శాఖ కార్యక్రమాల అమలుపై అధికారులు వివరాలు అందించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా చేపడుతున్న చర్యలపై మంత్రులు ఆరా తీశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా, సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ, విద్యుత్ సరఫరా వ్యవస్థ, రహదారుల అభివృద్ధి పనులపై కూడా సమీక్ష నిర్వహించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. పంచాయతీరాజ్ శాఖ, కార్మిక శాఖతో పాటు వివిధ ప్రభుత్వ విభాగాల పనితీరును సమావేశంలో పరిశీలించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా స్పందించాలని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని మంత్రులు ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతను మెరుగుపర్చడంతో పాటు సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటించాలని కోరారు. ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగేలా పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్, రఘునందన్ రావు, శాసనమండలి సభ్యుడు అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజీవరెడ్డి, చింత ప్రభాకర్, మాణిక్ రావు, సునీత లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు జిల్లా కలెక్టర్ పాండు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

## హైదరాబాద్‌ను ముంచెత్తిన వర్షం

హైదరాబాద్, జూన్ 9




హైదరాబాద్ నగరంలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ముఖ్యంగా సైబరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కుండపోత వాన పడటంతో జనజీవనం కొంతసేపు అస్తవ్యస్తమైంది. కార్యాలయాల నుంచి ఇంటికి తిరిగి వెళ్లే సమయంలో వర్షం ప్రారంభం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీ ప్రాంతాల్లో భారీ వర్షం కారణంగా రహదారులపై వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోయాయి. ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ రద్దీ ఏర్పడి వాహనాల రాకపోకలు నెమ్మదించాయి. పలుచోట్ల కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయిన పరిస్థితి కనిపించింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్ ప్రాంతాల్లో కూడా భారీ వర్షం కురవడంతో రోడ్లపై నీరు నిలిచింది. వర్షం తీవ్రత కారణంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆకస్మికంగా వర్షం కురవడంతో ప్రజలు ఆశ్రయం కోసం పరుగులు తీశారు. కార్యాలయాల సమయం కావడంతో ఐటీ కారిడార్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమైంది. ఉద్యోగులు తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ఎక్కువ సమయం పట్టింది. ట్రాఫిక్ పోలీసులు వాహనాల రాకపోకలను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

పలు ప్రాంతాల్లో రహదారులపై నీరు నిలవడంతో వాహనాల వేగం తగ్గిపోయింది. కొన్ని లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వలు కనిపించగా, మున్సిపల్ సిబ్బంది అప్రమత్తమై పరిస్థితిని పర్యవేక్షించారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించేందుకు బృందాలను సిద్ధంగా ఉంచారు. వాతావరణ శాఖ సూచనల మేరకు నగరంలో మరో కొన్ని గంటల పాటు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అవసరం లేకుంటే ప్రజలు బయటకు రావద్దని, వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని సూచించారు.

# పోలీస్ ఉద్యోగాల భర్తీ కోరుతూ వినతి

హైదరాబాద్, జూన్ 9



రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోలీస్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకుడు అనుగుల రాకేశ్ రెడ్డి తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌ను కలిశారు. హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో నిరుద్యోగ జేఏసీ, పోలీస్ ఉద్యోగార్థుల ప్రతినిధి బృందం కూడా పాల్గొంది. ఈ సందర్భంగా పోలీస్ ఉద్యోగార్థులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న సుమారు పంతొమ్మిది వేల పోలీస్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. నియామక ప్రక్రియలో జాప్యం కారణంగా వేలాది మంది యువత ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని వివరించారు. పోలీస్ నియామకాలకు సంబంధించిన వయోపరిమితిని పెంచాలని కూడా ప్రతినిధి బృందం కోరింది. కానిస్టేబుల్ పోస్టులకు గరిష్ఠ వయో పరిమితిని ముప్పై ఆరు సంవత్సరాలకు, ఉప నిరీక్షక పోస్టులకు ముప్పై ఎనిమిది సంవత్సరాలకు పెంచాలని సూచించింది. నియామక ప్రక్రియల్లో ఆలస్యం కారణంగా వయోపరిమితి దాటిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని వారు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల ఉద్యోగార్థులకు ఇబ్బం దులు కలిగిస్తున్న జీవో నంబర్ నలభై ఆరు రద్దు చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. గ్రామీణ యువతకు సమాన అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయాలు తీసుకోవాలని డీజీపీని అభ్యర్థించారు. ఉద్యోగార్థుల సమస్యలను డీజీపీ సీవీ ఆనంద్ శ్రద్ధగా విన్నట్లు సమాచారం. వారు ప్రస్తావించిన అంశా లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని, సంబంధిత అధికారులతో చర్చించి సాధ్యమైనంత మేరకు సానుకూల పరిష్కారం కోసం ప్రయత్నిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై ఆగ్రహం



**హైదరాబాద్, జూన్ 9**

నిజాంపేట డంపింగ్ యార్డు వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానిక ప్రజలు, డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారులు, భవిష్యత్తులో అక్కడ విద్యనభ్యసించనున్న గురుకుల విద్యార్థులకు ఉపశమనం కలిగించేలా కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రకటించారు. ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డును ముప్పై రోజుల్లోగా తరలిస్తామని స్పష్టం చేశారు. బాచుపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల నూతన భవన సమీపంలోని డంపింగ్ యార్డును జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరితో కలిసి పరిశీలించిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. డంపింగ్ యార్డు కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా గమనించామని తెలిపారు. కొన్ని నిమిషాలు కూడా అక్కడ నిలబడలేని పరిస్థితి నెలకొన్నట్లు మంత్రి పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా డంపింగ్ యార్డు తరలింపు అత్యవసరమైందన్నారు. ఈ ప్రాంతంలో షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల కోసం ఇరవై కోట్ల రూపాయల వ్యయంతో ఆధునిక హాస్టల్ నిర్మాణం జరుగుతోందని, త్వరలో విద్యార్థులు అక్కడికి రానున్న నేపథ్యంలో పరిశు భ్రమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. కాలనీవాసులు తమ సమస్యలను వివరించగా తీవ్రంగా కలచివేసిందని మంత్రి తెలిపారు. గతంలో చిన్నారిపై కుక్కల దాడి జరిగిన ఘటన బాధాకరమని పేర్కొన్నారు. డంపింగ్ యార్డు పరిసరాలు అసాంఘిక శక్తులకు కేంద్రంగా మారుతున్నాయన్న ప్రజల ఆందోళనలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుం టోందన్నారు. ప్రాంతంలో భద్రతను మరింత బలోపేతం చేసేందుకు పోలీసు శాఖతో చర్చించి ప్రత్యేక పెట్రోలింగ్ వాహనం ఏర్పాటు చేయాలని సూచిస్తామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకో వాలని పోలీసు అధికారులను ఆదేశిస్తామని వెల్లడిం చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ప్రభు త్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. గతంలో డంపింగ్ యార్డు తరలింపుపై పలు ఫిర్యాదులు వచ్చిన ప్పటికీ పరిపాలనా కారణాలతో కొంత ఆలస్యం జరిగిం దని మంత్రి వివరిం చారు. ప్రస్తుతం అన్ని శాఖల సమ న్వయంతో వేగంగా చర్యలు చేపట్టి నెల రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపిస్తామని స్పష్టం చేశారు.

# రైతులకు చేరువగా బ్యాంకింగ్ సేవలు



**ఖమ్మం, జూన్ 10**

రైతులు, స్వయం సహాయక సంఘాలు, గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన కరుణగిరి, చెరువు మాదారం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు శాఖలను మంత్రులు ప్రారంభించారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కరుణగిరి డీసీసీబీ శాఖను వరంగల్ క్రాస్ రోడ్డులో, నేలకొండపల్లి మండలం చెరువు మాదారం గ్రామంలోని డీసీసీబీ శాఖను సంయుక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ సహకార బ్యాంకింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ గ్రామీణ ప్రాంతాలకు ఆధునిక ఆర్థిక సేవలను అందిస్తున్నామని తెలిపారు. రైతులకు అవసరమైన రుణాలు, పొదుపు సేవలు, ఇతర బ్యాంకింగ్ సౌకర్యాలు సులభంగా అందుబాటులోకి రావడంలో డీసీసీబీ శాఖలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోం దని పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రైతులపై ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం ఇరవై వేల కోట్ల రూపాయల రుణమాఫీ అమలు చేసి అండగా నిలి చిందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో సహకార బ్యాంకుల పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఆర్థిక సహాయం అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి సహకార బ్యాంకులు వెన్నెముకలా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. రైతులు, మహిళా సంఘాలు బ్యాంకింగ్ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పనితీరు ప్రశంసనీయమని ఈ సందర్భంగా మంత్రులు పేర్కొన్నారు.

# రహదారి పునరుద్ధరణ త్వరలో పూర్తి



**హైదరాబాద్, జూన్ 9**

సంబంధిత ప్రాంతంలో రహదారి తవ్వకం పనులు ట్రాన్స్‌కో శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ కేబుల్‌ల ఏర్పాటు కోసం చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కారణంగా రహదారిపై తాత్కాలిక అంతరాయాలు ఏర్పడ్డాయని తెలిపారు. అదే రహదారిపై హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కూడా ప్రతిపాదిత దశలో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పనులు త్వరలో ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున పూర్తి స్థాయి రహదారి పునరుద్ధరణను ఇప్పటివరకు చేపట్టలేదని వివరించారు. అయితే ప్రస్తుతం అవసరమైన మేరకు తాత్కాలిక మరమ్మతు పనులు ఇప్పటికే నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు తగ్గించే లక్ష్యంతో ప్రాథమిక పునరుద్ధరణ చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. మిగిలిన రహదారి పునరుద్ధరణ పనులను కూడా రాబోయే కొద్ది రోజుల్లో పూర్తి చేయనున్నట్లు అధికారులు హామీ ఇచ్చారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ అంశంపై సంబంధిత శాఖలతో సమన్వయం కొనసాగిస్తున్నామని అధికారులు తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు అన్ని విభాగాలు కలిసి పనిచేస్తున్నాయని వెల్లడించారు. రహదారి పనుల వల్ల తాత్కాలికంగా ఎదురవుతున్న అసౌకర్యాన్ని ప్రజలు సహనంతో భరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం ఆ ప్రాంతంలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని తెలిపారు.

# తిరుమలలో భక్తుల వెల్లువ



**తిరుమల, జూన్ 9**

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. మరికొద్ది రోజుల్లో విద్యాసంస్థలు పునఃప్రారంభం కానుండటంతో కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున వస్తున్నారు. దీంతో తిరుమలలో రద్దీ రోజురోజుకూ పెరుగుతోంది. ఈ ఉదయం ఏడు గంటల సమయానికి వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయాయి. భక్తులు శిలాతోరణం వరకు క్యూలైన్లలో వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. రద్దీ కారణంగా భక్తులు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. అయినప్పటికీ భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి దర్శనం కోసం వేచి ఉంటున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఎలాంటి టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనం పొందేందుకు పదిహేను నుంచి పద్దెనిమిది గంటల సమయం పడుతోంది. అలాగే సమయ నిర్ధారిత దర్శన టోకెన్లు కలిగిన భక్తులకు కూడా నాలుగు నుంచి ఆరు గంటల వరకు నిరీక్షణ తప్పడం లేదు. భక్తుల రద్దీ పెరగడంతో దర్శన ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు. నిన్న ఒక్కరోజే రికార్డు స్థాయిలో తొంభై ఐదు వేల నూట యాభై ఇద్దరు మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఇది ఇటీవలి కాలంలో నమోదైన అత్యధిక దర్శనాల్లో ఒకటిగా అధికారులు పేర్కొన్నారు. దర్శనాల సంఖ్య పెరగడంతో తిరుమలలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత ఉత్సాహభరితంగా కనిపిస్తోంది. మొక్కులు తీర్చుకునేందుకు వచ్చిన భక్తుల్లో నలభై వేల ఆరు వందల ఒకరు తలనీలాలు సమర్పించారు. శ్రీవారిపై భక్తుల విశ్వాసానికి ఇది నిదర్శనమని అధికారులు తెలిపారు. మరోవైపు ప్రసాదాల కోసం కూడా భారీ డిమాండ్ కనిపించింది. నిన్న ఒక్కరోజే నాలుగు లక్షల ఇరవై ఒక వేల లడ్డూలను విక్రయించినట్లు దేవస్థానం వెల్లడించింది. భక్తుల కానుకల రూపంలో శ్రీవారి హుండీకి నాలుగు కోట్ల నలభై నాలుగు లక్షల రూపాయల ఆదాయం సమకూరింది. రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, వైద్యసేవలు, అన్నప్రసాద పంపిణీ, భద్రతా ఏర్పాట్లను అధికారులు మరింత బలోపేతం చేస్తున్నారు.

# విద్యార్థుల నమోదు పెంచాలి



**ములుగు, జూన్ 9**

జిల్లాలో ప్రతి పాఠశాలలో కనీసం పది శాతం మేర విద్యార్థుల నమోదు పెరుగుదల సాధించా లని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవ రావు అధికారులను ఆదేశించారు. విద్యార్థుల నమోదు పెంపు, విద్యా నాణ్యత మెరుగుదల, పాఠశాలల పునఃప్రారంభ ఏర్పాట్లపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేకంగా విద్యార్థులు లేని జీరో పాఠశాలల్లో నమోదు పెంచేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య పెంపు కోసం గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, తల్లిదండ్రులను చైతన్యపరచాలని అధికారులకు సూచించారు. చిన్నబోయినపల్లి పాఠశాలలో పన్నెండు మంది నుంచి నూట ఇరవై మందికి విద్యార్థుల నమోదు పెరగడం ఆదర్శప్రాయమని ప్రశంసించారు. రెండువేల ఇరవై ఆరు--ఇరవై ఏడు విద్యా సంవత్సరాన్ని విజయవంతంగా ప్రారంభిం చేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయా లని కలెక్టర్ పేర్కొన్నారు. బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి ప్రతి విద్యార్థిని పాఠశా లలో చేర్పించేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల హాజరు నమోదులో సాంకేతిక విధా నాలను సక్రమంగా అమలు చేయాలని తెలి పారు. ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞాన మిష న్ అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. చిన్న వయసు నుంచే విద్యార్థుల్లో చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమాలను బలోపేతం చేయాలని పేర్కొన్నారు. విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు.



## రేవంత్ పాలనపై దాసోజు విమర్శలు

**హైదరాబాద్, జూన్ 9**

తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రజలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు, వివిధ డిక్లరేషన్లు, మహిళలు, రైతులు, యువతకు ఇచ్చిన హామీల అమలుపై బహిరంగ చర్చకు ప్రభుత్వం సిద్ధమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పాలన కంటే ప్రచారానికే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని గతంలో అభివృద్ధి పథంలో నడిపించిన బీఆర్ఎస్ పాలనతో పోలిస్తే ప్రస్తుతం అభివృద్ధి మందగించిందని దాసోజు శ్రవణ్ వ్యాఖ్యానించారు.

## బాలికకు అండగా మంత్రి పొంగులేటి

**ఖమ్మం, జూన్ 9**

ఖమ్మం నగరంలో బాలికపై జరిగిన అమానుష దాడి, హత్యాయత్నం ఘటనపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన సమాజాన్ని తలదించుకునేలా చేసిందని పేర్కొంటూ బాధ్యుడిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



తల్లంపాడు గ్రామానికి చెందిన రేగళ్ల రమేశ్ కుమార్తెపై జరిగిన ఈ దారుణ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని మంత్రి తెలిపారు. నిందితుడిపై వెంటనే కఠిన చట్టాల కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు వేగవంతం చేయా లని పోలీసు అధికారులకు సూచించారు. ఘటన విషయం తెలిసిన వెంటనే మంత్రి పొంగులేటి బాధిత బాలిక తండ్రితో, గ్రామ సర్పంచ్‌తో ఫోన్‌లో మాట్లాడి పరా మర్శించారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా కల్పిం చారు. "ముందు మన పాప ప్రాణాలను కాపా డుకుందాం.. అధైర్యప డకండి.. నేనున్నా" అంటూ బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. బాలిక కు అత్యున్నత వైద్య సేవలు అందించేందుకు వెంటనే హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించాలని అధికారులను ఆదేశించారు.



## పొందూరులో ఎంఎస్ఎంఈ పార్క్

**శ్రీకాకుళం, జూన్ 9**

జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి మరింత వేగం తీసుకురావాలనే లక్ష్యంతో పొందూరు మండలం వెంకటరాయునిగూడెంలో ఎంఎస్ఎంఈ పార్క్ నిర్మాణానికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శంకుస్థాపన చేశారు. పది కోట్ల నలభై ఐదు లక్షల రూపాయల వ్యయంతో ఈ పార్క్‌ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను విస్తరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించారు. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుతో స్థానిక యువతకు స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, చిన్న పరిశ్రమలకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఒకేచోట లభిస్తాయని చెప్పారు. దీనివల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు స్థానికంగా ఉపాధి కల్పన కూడా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందితేనే ప్రాంతీయ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి పేర్కొన్నారు. పెట్టుబడులను ఆకర్షించడం, యువతను పారిశ్రామిక రంగం వైపు ప్రోత్సహించడం, స్థానిక వనరులను సమర్థంగా వినియోగించడం వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

## కుమారుడిని హత్య చేసి తండ్రి ఆత్మహత్య.. నల్గొండ జిల్లాలో విషాద ఘటన

**దేవరకొండ/నల్గొండ, జూన్ 9**

నల్గొండ జిల్లా కేంద్రంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాలు, అనారోగ్య సమస్యల నేపథ్యంలో ఓ తండ్రి తన కుమారుడిని హత్య చేసి అనంతరం తాను ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసుల కథనం ప్రకారం, నల్గొండ మండలం అప్పాజీపేట గ్రామానికి చెందిన పబ్బతిరెడ్డి లింగారెడ్డి (45) విద్యుత్ శాఖలో లైన్‌మన్‌గా పనిచేస్తూ నల్గొండ పట్టణంలోని కనకదుర్గ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఆయన కుమారుడు ప్రణీత్ రెడ్డి (13) స్థానిక ప్రైవేట్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. సోమవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో లింగారెడ్డి తన కుమారుడిపై దాడి చేసి హత్య చేసిన అనంతరం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటన సమయంలో ఆయన భార్య హైదరాబాద్‌లో ఉండగా, కుటుంబ సభ్యులు ఇతర పనుల నిమిత్తం బయటకు వెళ్లినట్లు సమాచారం. కొద్ది నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి, కుమారుడు ఇద్దరూ గాయపడగా, అప్పటి నుంచి మానసికంగా, శారీరకంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు స్థానికులు పోలీసులకు తెలిపారు. అయితే ఘటనకు గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని అధికారులు పేర్కొన్నారు.

సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

## ఖమ్మంలో దారుణం: 12 ఏళ్ల బాలికపై లైంగిక దాడికి యత్నం

**అపార్ట్‌మెంట్ పైనుంచి కిందకు నెట్టేసిన దుండగుడు**

**ఖమ్మం:జూన్ 10**

ఖమ్మం నగరంలో అభంశుభం తెలియని 12 ఏళ్ల బాలికపై ఓ దుండగుడు అత్యంత దారుణానికి ఒడిగట్టాడు. బాలికపై లైంగిక దాడికి ప్రయత్నించడమే కాకుండా, దొరికిపోతాననే భయంతో ఆమెను అపార్ట్‌మెంట్ పైనుంచి కిందకు తోసేశాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.పోలీసులు మరియు స్థానికుల కథనం ప్రకారం.. ఖమ్మం నగరంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఈ అమానుష ఘటన చోటుచేసుకుంది. నిందితుడు బాలికను లైంగికంగా వేధించేందుకు ప్రయత్నించగా, ఆమె ప్రతిఘటించింది. ఆ సమయంలో ఎవరైనా చూస్తారనే భయంతో లేదా తన నేరం బయటపడుతుందనే ఉద్దేశంతో నిందితుడు విచక్షణ కోల్పోయి, బాలికను అపార్ట్‌మెంట్ పైనుంచి కిందకు నెట్టేశాడు. పైనుంచి కిందకు పడటంతో బాలికకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, బాలికను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలికకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న ఖమ్మం పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఘటనకు గల పూర్తి కారణాలు, నిందితుడి నేపథ్యంపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ దారుణంపై నగరవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ వార్తకు సంబంధించి మరిన్ని వివరాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## రైతులకు ఏఐ ఆధారిత వాతావరణ హెచ్చరికలు..

**తెలంగాణ ప్రభుత్వ వినూత్న కార్యక్రమం**

**హైదరాబాద్, జూన్ 9**

రైతులకు సకాలంలో వాతావరణ సమాచారం అందించి పంట నష్టాలను తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత వాతావరణ సలహా సేవలను ప్రారంభించింది. ఈ సేవల ద్వారా రైతులకు మండల స్థాయిలో వర్షపాతం, ఉష్ణోగ్రతలు, వాతావరణ పరిస్థితులపై ముందస్తు హెచ్చరికలు నేరుగా వాట్సాప్ ద్వారా అందనున్నాయి. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డెవలప్‌మెంట్ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇండియా (డీఐఎల్ ఇండియా), ఎవిడెన్స్ యాక్షన్ సంస్థల సహకారంతో 'తెలంగాణ వెదర్ అడ్వైజరీ ప్రోగ్రామ్'ను అమలు చేస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వాతావరణ మార్పులు వ్యవసాయ రంగానికి సవాలుగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు ఖచ్చితమైన, సకాలంలో సమాచారం అందించడం అత్యంత అవసరమన్నారు. ఏఐ ఆధారిత వాతావరణ అంచనాల ద్వారా రైతులు సరైన సమయంలో సాగు నిర్ణయాలు తీసుకుని పంట నష్టాలను తగ్గించుకోవడంతో పాటు ఉత్పాదకతను పెంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. మొదటి దశలో రాష్ట్రంలోని 17 జిల్లాల 304 మండలాల్లో రైతు భరోసా డేటాబేస్‌లో నమోదైన సుమారు 15 లక్షల మంది రైతులకు ఈ సేవలను అందించనున్నారు. రైతులు వాట్సాప్ ద్వారా తమ సందేహాలను వాయిస్ మెసేజ్ రూపంలో పంపితే, భవిష్యత్తులో ఏఐ ఆధారిత వ్యవస్థ ద్వారా సమాధానాలు అందించే విధంగా సేవలను మరింత విస్తరించనున్నట్లు అధికారులు తెలిపారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను వినియోగించడంలో తెలంగాణ ముందంజలో ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం రైతులకు వాతావరణ సంబంధిత ప్రమాదాలను ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకునేందుకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యాసంస్థల పరిసరాల్లో ఆకస్మిక తనిఖీలు

## గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు సూర్యాపేట పోలీసుల ప్రత్యేక చర్యలు

**సూర్యాపేట టౌన్, జూన్ 9**

విద్యార్థుల్లో గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు సూర్యాపేట పట్టణ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. 60 ఫీట్ల రోడ్డు, రాజీవ్‌నగర్, పీఎస్ఆర్ సెంటర్‌తో పాటు ఇతర విద్యాసంస్థలు అధికంగా ఉన్న ప్రాంతాల్లోని మెడికల్ షాపులు, పాన్ దుకాణాలు, టీ స్టాళ్లు తదితర వ్యాపార కేంద్రాలను పోలీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణ యజమానులు, నిర్వాహకులకు విద్యార్థులకు పొగాకు ఉత్పత్తులు, మత్తు పదార్థాలు లేదా వాటికి సంబంధించిన వస్తువులను విక్రయించవద్దని స్పష్టమైన సూచనలు చేశారు. ఇటీవలి కాలంలో గంజాయి వినియోగం యువతలో, ముఖ్యంగా విద్యార్థుల్లో పెరుగుతున్న నేపథ్యంలో అది ఒక సామాజిక సమస్యగా మారుతోందని పోలీసులు ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల బారిన పడితే యువత భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉందని, తల్లిదండ్రులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో మత్తు పదార్థాల విక్రయం, వినియోగంపై ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని, మత్తు పదార్థాల వ్యాపారులు, విక్రేతలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. యువతను మత్తు పదార్థాల బారినుంచి కాపాడటం, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు.








## అవినీతి ఆరోపణలను రుజువు చేస్తే రాజకీయ సన్యాసం

**మాజీ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకుల సవాల్**



**కోదాడ, జూన్ 9**

నియోజకవర్గ అభివృద్ధి, అవినీతి అంశాలపై బహిరంగ చర్చకు సిద్ధమని కాంగ్రెస్ పార్టీ నాయకులు సవాల్ విసిరారు. కోదాడలో అవినీతి జరుగుతోందంటూ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. మంగళవారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాట్లాడారు.

**ప్రజలకు అన్నీ తెలుసు:**

ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే బొల్లం హయాంలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను నియోజకవర్గ ప్రజలు మర్చిపోలేదని అన్నారు. "గత పాలనలో గంజాయి, ఇసుక, మట్టి దందాల్లో షాడో ఎమ్మెల్యేలతో టోకెన్లు పెట్టించి ప్రజల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడింది ఎవరో అందరికీ తెలుసు. దళిత బంధు పథకం పేరుతో దళితులను మోసం చేసిన వారు ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉంది" అని విమర్శించారు.

**అభివృద్ధే ధ్యేయం:**

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని వారు స్పష్టం చేశారు. వేల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్న తమ నాయకులపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఆరోపణలు నిజమని నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేసేందుకు సిద్ధమని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ పారా సీతయ్య, నాయకులు చింతలపాటి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్, ఎడవల్లి బాల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, తూనం కృష్ణ, ఎలమందల నరసయ్య, పాశం శ్రీను, సైదిబాబు, పిల్లుట్ల శ్రీను, బాగ్దాద్, పిడతల శ్రీను, గంధం యాదగిరి, చింతా బాబు, పాలూరి సత్యనారాయణ, ఉప్పగండ్ల శ్రీను, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

**వర్కింగ్ మేట్ల వ్యవస్థలో పారదర్శకత ఉండాలి**

**బీజేపీ మండల అధ్యక్షుడు పారెల్లి మహేష్**

**చిలుకూరు, జూన్ 9**



మండలంలోని గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) కూలీల హాజరు నమోదులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు పారెల్లి మహేష్ కోరారు. సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ కూలీల హాజరును నమోదు చేసే సమయంలో ఫోటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసేందుకు నియమించిన వర్కింగ్ మేట్ల వ్యవస్థ సక్రమంగా పనిచేయాలని అన్నారు. అయితే కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు వర్కింగ్ మేట్లను తరచూ మారుస్తూ, "ఆన్‌లైన్ సర్వర్ పనిచేయడం లేదు" అనే కారణాలు చూపుతూ కూలీల హాజరు నమోదును గంటల తరబడి ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు. దీంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలతో వ్యక్తిగతంగా చర్చలు జరిపి తమ అనుచరులను వర్కింగ్ మేట్లుగా కొనసాగించే ప్రయత్నాలు చేస్తున్నారనే ఫిర్యాదులు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు రామినేని నరసింహా వర్మ, కొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తిప్పిరిశెట్టి బసవయ్య, బోడ అనిల్‌కుమార్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు కట్టకోల వెంకటమ్మ, బత్తిని శ్రీనివాస్, రణబోతు వెంకట్‌రెడ్డి, కోడారు సుదర్శన్, మోదుగు శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడుల మూసివేత ఆలోచనను విరమించుకోవాలి

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీవ్ర ఆందోళన**

**పేద విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీయొద్దు: రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్**



**సంగారెడ్డి, జూన్ 09 :**

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను మూసివేయాలనే ప్రభుత్వ ఆలోచన పట్ల తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ విధమైన నిర్ణయం తీసుకోవడం అత్యంత బాధాకరమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ మండిపడ్డారు. సంగారెడ్డిలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన వేలాది మంది పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలపైనే ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు పాఠశాలలను మూసివేయడం వల్ల ఆయా వర్గాల పిల్లల భవిష్యత్తు అంధకారంలో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బడులను మూసివేసే ఆలోచనను విరమించుకుని, వాటిని బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, మరుగుదొడ్లు, స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసులు, మోటివేషన్ తరగతులు ఏర్పాటు చేసి, వాటిని ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్, మునిపల్లి మండల నాయకులు జగన్, రవి, తుకారాం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## జులై5న రాజకీయ సమరభేరి సభను విజయవంతం చేయాలి

**రాష్ట్ర కార్యదర్శి నగేష్ ముదిరాజ్**

**మెదక్ జిల్లా జూన్ 09**

తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన వెనుకబడిన తరగతులకు రాజకీయ వాటా దక్కడమే ధ్యేయంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోరాడుతోంది" అని పార్టీ రాష్ట్ర కార్యదర్శి బసాపురం నగేష్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు ఇమాపురం యాదగిరి గౌడ్ స్పష్టం చేశారు. జూలై 5వ తేదీన భువనగిరి వేదికగా (బెల్లి లలిత ప్రాంగణం) నిర్వహించబోయే భారీ బహిరంగ సభ 'రాజ్యాధికార సమరభేరి' సన్నాహక సమావేశాన్ని మెదక్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధ గౌడ్, యూత్ అధ్యక్షులు పోతుల రవీందర్, సోషల్ మీడియా అధ్యక్షులు కమలయ్య గారి సురేష్ ముదిరాజ్, గౌతమ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు సిద్ధక్క పరశురాములు, మెదక్ మండలు అధ్యక్షుడు బాబు, నవీన్, నవనీత, అనుష, ఐశ్వర్య, కూతురు రాణి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీని కలిసిన బార్ అసోసియేషన్ ప్రతినిధులు

**సూర్యాపేట, జూన్ 9**

సూర్యాపేట జిల్లా బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మంగళవారం సాయంత్రం జిల్లా పోలీసు అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నర్సింహా ను, అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డిను వారి కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ చేపడుతున్న చర్యలను అభినందిస్తూ, న్యాయవాదులు మరియు పోలీసు శాఖ మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ భేటీలో జిల్లా బార్ అసోసియేషన్ ప్రతినిధులు పలు అంశాలపై చర్చించినట్లు తెలిసింది. న్యాయ వ్యవస్థ, పోలీసు శాఖలు ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడంలో పరస్పర సహకారం ఎంతో కీలకమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, నూకల సుదర్శన్ రెడ్డి,కార్యదర్శి, హసేన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పీఎఫ్ ఖాతాదారులకు శుభవార్త
# త్వరలో ఖాతాల్లో 8.25% వడ్డీ జమ

**హైదరాబాద్, జూన్ 9**

ఉద్యోగుల భవిష్య నిధి (పీఎఫ్) ఖాతాదారులకు ఊరటనిచ్చే వార్త. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 8.25 శాతం వడ్డీని ఖాతాల్లో జమ చేసేందుకు ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సమాచారం. చాలా కాలంగా వడ్డీ జమ కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది ఉద్యోగులకు ఇది మంచి పరిణామంగా భావిస్తున్నారు. వడ్డీ జమ ప్రక్రియకు అవసరమైన ఆర్థిక శాఖ ఆమోదం, డేటా సరిచూడటం వంటి కీలక




పనులు తుది దశకు చేరుకున్నాయని తెలుస్తోంది. దీంతో రాబోయే కొన్ని వారాల్లోనే వడ్డీ మొత్తాలు నేరుగా ఖాతాదారుల పీఎఫ్ అకౌంట్లలో జమయ్యే అవకాశం ఉంది. దీంతో ఉద్యోగుల పీఎఫ్ నిల్వలు మరింత పెరగనున్నాయి. ఇదే సమయంలో ఖాతాదారులకు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈపీఎఫ్ఓ 3.0 అనే కొత్త డిజిటల్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురానుంది. ఈ కొత్త విధానం ద్వారా పీఎఫ్ ఉపసంహరణలు, ఖాతా బదిలీలు, ఇతర సేవలు మరింత సులభంగా మరియు వేగంగా పూర్తయ్యేలా చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా ఉద్యోగం మారినప్పుడు పీఎఫ్ ఖాతా బదిలీ ప్రక్రియను సులభతరం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఖాతాదారులు తమ పీఎఫ్ బ్యాలెన్స్‌ను సులభంగా తెలుసుకోవచ్చు.




## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షాక్ రుణాలపై
# వడ్డీ రేట్లు పెంపు

**ముంబై, జూన్ 9**

దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో ఒకటైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తన ఖాతాదారులకు కీలక ప్రకటన చేసింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ ఆధారిత రుణ వడ్డీ రేట్లను 10 బేసిస్ పాయింట్ల వరకు పెంచు తున్నట్లు వెల్లడించింది. సవరించిన కొత్త వడ్డీ రేట్లు జూన్ 8 నుంచే అమల్లోకి వచ్చినట్లు బ్యాంకు తెలిపింది. ఈ నిర్ణయంతో గృహ రుణాలు, వాహన రుణాలు, వ్యక్తిగత రుణాలు తీసుకున్న పాత, కొత్త ఖాతాదారులపై అదనపు వడ్డీ భారం పడే అవకాశం ఉంది. నిధుల సమీకరణ వ్యయం పెరగడాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్యాంకు పేర్కొంది. సవరించిన వడ్డీ రేట్ల ప్రకారం ఆరు నెలల కాలపరిమితి రుణాల వడ్డీ రేటు 8.35 శాతానికి పెరిగింది. ఏడాది కాలపరిమితి రేటు 8.40 శాతానికి చేరగా, రెండేళ్ల కాలపరిమితి రేటు 8.55 శాతానికి పెరిగింది. మూడేళ్ల కాలపరిమితి రేటు 8.65 శాతంగా నిర్ణయించారు.

## జూలై 1 నుంచి బీఎండబ్ల్యూ కార్లు ఖరీదు
# ధరలు పెంచనున్న సంస్థ

**న్యూఢిల్లీ, జూన్ 9 (మన దీపం) :**

లగ్జరీ కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా వినియోగదారులకు కీలక ప్రకటన చేసింది. కంపెనీ తన వాహనాల ధరలను జూలై 1 నుంచి 2 శాతం వరకు పెంచనున్నట్లు అధికారికంగా వెల్లడించింది. దేశీయంగా తయారయ్యే మోడళ్లతో పాటు విదేశాల నుంచి దిగుమతి చేసుకునే అన్ని కార్లపై ఈ ధరల పెంపు అమల్లోకి రానుంది. ముడి పదార్థాల వ్యయం పెరగడం, ఉత్పత్తి మరియు సరఫరా ఖర్చులు అధికమవడం వల్ల ధరలను సవరించాల్సిన పరిస్థితి ఏర్పడిందని సంస్థ తెలిపింది. దీంతో బీఎండబ్ల్యూ కారు కొనుగోలు చేయాలనుకునే వినియోగదారులు జూన్ నెలాఖరులోగా బుకింగ్ చేసుకుంటే ప్రస్తుత ధరల ప్రయోజనం పొందే అవకాశం ఉంటుంది. ఇదిలా ఉండగా, మరోవైపు టయోటా సంస్థ తన ప్రజాదరణ పొందిన ఇన్నోవా క్రిస్టా మోడల్‌ను సరికొత్త ఫీచర్లతో అప్‌డేట్ చేసి మార్కెట్లోకి తీసుకొచ్చింది.

# సమాజాభివృద్ధికి విద్యావ్యవస్థ మూలం

## నూతన రీతులతో బోధిస్తూ యువతరాన్ని మేల్కొల్పాలి.. ఇంటర్ విద్యా సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జూన్ 9**

సమాజం గాడి తప్పకుండా అభివృద్ధి దిశలో పయనించాలంటే దానికి విద్య వ్యవస్థ మూలమని, అలాంటి విద్యా వ్యవస్థ ఉపాధ్యాయులు, అధ్యాపకుల చేతిలో ఒక ఆయుధం లాగా ఉన్నదని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఉద్బోధించారు.. మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అధ్యాపకులు పాత పద్ధతిలో కాకుండా నూతన రీతులలో యువతను మేల్కొల్పి, పిల్లలు ఆకట్టుకునేలా పాఠాలు బోధించి వారిని ఉన్నత స్థితిలో నిలపాలని సూచించారు. ఒక తరం నుంచి మరో తరానికి మార్పు అనేది అది ఉపాధ్యాయుల చేతిలో ఉంటుందని గుర్తు చేశారు. విద్యార్థుల జీవితాలను రూపకల్పన చేసే అదృష్టం ఉపాధ్యాయ లోకానికి ఉంటుందన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు అభ్యసిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు ప్రతి ఒక్కరు సంకల్పంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థులకు ఏఐ, ఆన్లైన్ కోర్సెస్, ఫిజిక్స్ వాలా తదితర ఇన్నోవేషన్ విధానంలో బోధన ఉండాలన్నారు. ఇంటర్లో ఫలితాలు తగ్గిన దాని గురించి కాకుండా భవిష్యత్తులో ఎలాంటి ప్రణాళికతో ముందుకు సాగుతారనేది ఆలోచించాలని తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో మార్పు తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు సంకల్పంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ కళాశాల కంటే ప్రభుత్వ కళాశాలలోనే అధ్యాపకులకు, విద్యార్థులకు ఎక్కువ నైపుణ్యం ఉంటుందని అన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతుందన్నారు. ఆయా కళాశాల వారీగా గత సంవత్సరం ఫలితాలపై అధ్యాపకులతో చర్చించి ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. డిఐఈఓ బి. సులోచన రాణి మాట్లాడుతూ గత సంవత్సరం మొదటి సంవత్సరంలో 60.54 శాతం, ద్వితీయ సంవత్సరంలో 66.83 ఉత్తీర్ణత శాతం సాధించినట్లు వివరించారు.

ఈ విద్యా సంవత్సరం మరింత ఉన్నతమైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాల ప్రిన్సిపల్ పి. యాదయ్య, రాజమోహన్, వెంకటరమణ రెడ్డి, విజయ నాయక్, హరిప్రసాద్, గీతాబాయి, మృత్యుంజయ, వెంకటరమణ లతోపాటు ఆయా కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి
## జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ కమిషన్‌కు వినతిపత్రం

**న్యూఢిల్లీ, జూన్ 09**

దళిత క్రైస్తవులను షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) జాబితాలో చేర్చాలని కోరుతూ, తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు బి.ఆర్.ఎస్ క్రైస్తవ రాష్ట్ర నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం న్యూఢిల్లీలోని డా. బి.ఆర్. అంబేద్కర్ భవన్‌లో, కేంద్ర ప్రభుత్వం నియమించిన జాతీయ విచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ కె.జి. బాలకృష్ణన్‌ను కలిసి ఆయన వినతిపత్రాన్ని సమర్పించారు.

**సామాజిక న్యాయం కోసం పోరాటం**

ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ, దళిత క్రైస్తవులు మతం మారినప్పటికీ వారి సామాజిక, ఆర్థిక మరియు విద్యాపరమైన వెనుకబాటుతనం ఏమాత్రం తొలగిపోలేదని స్పష్టం చేశారు. రాజ్యాంగం కల్పించిన సామాజిక న్యాయం వీరికి కూడా వర్తించాలని, అందుకు ఎస్సీ



హోదా కల్పించడమే ఏకైక మార్గమని ఆయన కమిషన్‌కు వివరించారు.

**ప్రధాన డిమాండ్లు:**

వివక్ష నిర్మూలన: దళిత క్రైస్తవులు సమాజంలో ఎదుర్కొంటున్న వివక్షను కమిషన్ దృష్టికి తీసుకువెళ్లారు.

**సమాన అవకాశాలు:**

ఎస్సీ హోదా లభిస్తే విద్య, ఉపాధి, మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో దళిత క్రైస్తవులకు సమాన అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వ జోక్యం: ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం మానవీయ కోణంలో పరిశీలించి, సామాజిక న్యాయం కోసం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించడం అనేది సామాజిక సమానత్వ సాధనలో ఒక కీలక అడుగు అని బిషప్ దుర్గం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిగణనలోకి తీసుకుని చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పెరిగిన బంగారం ధరలు

**హైదరాబాద్, జూన్ 9**

గత వారం రోజులుగా వరుసగా తగ్గుముఖం పట్టిన బంగారం ధరలు నేడు ఒక్కసారిగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి ధరలు ఎగబాకడంతో దేశీయ మార్కెట్‌లోనూ అదే ప్రభావం కనిపిం చింది. మరోవైపు వెండి ధరలు మాత్రం స్థిరంగా కొనసాగుతున్నాయి. బులియన్ మార్కెట్ వర్గాల సమాచారం ప్రకారం, నేడు ఉదయం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,53,160కు చేరుకుంది. గత ముగింపు ధరతో పోలిస్తే రూ.1,470 మేర పెరుగుదల నమోదైంది. అదే విధంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,350 పెరిగి రూ.1,40,400 వద్ద కొనసాగుతోంది. నగరంలో కిలో వెండి ధర రూ.2.70 లక్షల వద్ద స్థిరంగా ఉంది. దేశంలోని



ప్రధాన నగరాల్లో కూడా బంగారం ధరలు భారీగా పెరిగాయి. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,910కు చేరుకోగా, 22 క్యారె ట్ల బంగారం ధర రూ.1,42,000గా న మోదైంది. ముంబై లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1, 53,160 గా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,40, 400గాఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,53,310కు చేరగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,40,550గా నమోదైం ది. దేశవ్యాప్తంగా సగటున 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,450 వరకు పెరుగుదల కనిపించింది. దీంతో బంగారం కొనుగోలు చేయాల నుకునే వినియోగదారులు మరోసారి ధరల పెరుగుదలపై ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా పసిడి ధరలు బలంగా ట్రేడవుతున్నాయి.



## బడిబాటలో 20% అదనపు నమోదు సాధించాలి
### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, జూన్ 9**

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం వెబెక్స్ ద్వారా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యా ప్రమాణాల మెరుగుదల, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై అధికారులకు పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట' కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి పాఠశాలలో ఈ ఏడాది విద్యార్థుల నమోదును కనీసం 20 శాతం పెంచాలని లక్ష్యంగా నిర్దేశించారు. గతంలో జీరో ఎన్రోల్మెంట్ విద్యార్థులు లేని కారణంగా మూతపడిన పాఠశాలలను గుర్తించి, ఈ విద్యా సంవత్సరం నుండి వాటిని పునఃప్రారంభించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాకు కొత్తగా మంజూరైన 91 పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో ఇన్స్ట్రక్టర్లను, ఆయాలను త్వరితగతిన నియమించాలన్నారు. విస్తృత ప్రచారం నిర్వహించి ఈ కేంద్రాలలో చిన్నారులను పెద్ద సంఖ్యలో చేర్పించడంతో పాటు, అవసరమైన మౌలిక వసతులను సమకూర్చాలని స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరిగా గ్యాస్ కనెక్షన్లు, మరుగుదొడ్ల సౌకర్యం ఉండాలన్నారు. ముఖ్యంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ర్యాంపులు, వెస్ట్రన్ టాయిలెట్లను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పాఠశాలలకు ఇప్పటికే మంజూరైన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్లు, కంప్యూటర్లు నిరంతరం పనిచేసే స్థితిలో ఉండేలా చూసుకోవాలని, ఇంటర్నెట్ సౌకర్యం లేని పాఠశాలల వివరాలతో తక్షణమే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులను మెరుగుపరిచి, డిజిటల్ బోధన ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రాధాన్యత అని అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి బడిబాటను విజయవంతం చేయాలని కోరారు. ఈ వెబెక్స్ సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు హరికృష్ణ, సూర్యనారాయణ, రేణుక దేవి, పూలన్, వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మరియు విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఉజ్వల లబ్ధిదారులకు షాక్
## సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు 9 నుంచి 4కు కుదింపు

**న్యూఢిల్లీ, జూన్ 9**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై) లబ్ధిదారులకు కీలక మార్పు ప్రకటించింది. ఇప్పటివరకు ఏడాదికి 9 సబ్సిడీ ఎల్పీజీ సిలిండర్లపై అందుతున్న రాయితీని ఇకపై కేవలం 4 సిలిండర్లకే పరిమితం చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఉజ్వల లబ్ధిదారులపై ప్రభావం పడే అవకాశం ఉందని భావిస్తున్నారు. 2016లో ప్రారంభమైన ఉజ్వల పథకం కింద పేద కుటుంబాలకు ఉచిత ఎల్పీజీ కనెక్షన్లు అందించడంతో పాటు సబ్సిడీ ప్రయోజనాలు కల్పించారు. ప్రారంభంలో ఏడాదికి 12 సబ్సిడీ సిలిండర్లకు అర్హత ఉండేది. అనంతరం ఈ సంఖ్యను 9కు తగ్గించగా, తాజాగా మరోసారి కోత విధిస్తూ 4 సిలిండర్లకే పరిమితం చేశారు. ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా లబ్ధిదారుల సగటు వినియోగాన్ని ప్రభుత్వం పేర్కొంటోంది. పెట్రోలియం మంత్రిత్వ శాఖ అధికారుల ప్రకారం, ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లు పొందిన కుటుంబాలు సగటున ఏడాదికి నాలుగు సిలిండర్లను మాత్రమే వినియోగిస్తున్నట్లు గణాంకాలు వెల్లడించాయి.



## 'మైసా'లో విలన్‌గా తారక్ పొన్నప్ప రష్మికకు గట్టి సవాల

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప 2: ది రూల్'లో బుగ్గారెడ్డి పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకున్న కన్నడ నటు డు తారక్ పొన్నప్ప మరో భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా'లో ఆయన ప్రధాన ప్రతినాయకుడిగా నటిస్తున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. తారక్ పొన్నప్ప పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'ఈర' అనే పవర్‌ఫుల్ విలన్ పాత్రలో తారక్ కని పించనున్నారు. పోస్టర్‌లో లుంగీ, నల్లటి చొక్కా ధరించి, చేతిలో పాతకాలపు టెలిఫోన్ పట్టుకు ని తీవ్ర ఆవేశభరితమైన లుక్‌లో కనిపిం చారు. బ్యాక్‌డ్రాప్‌లో కనిపించే కాగడాల వెలు గులు, చీకటి వాతావరణం పాత్రలోని క్రూర త్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఈ ఫస్ట్ లుక్‌తోనే సినిమా కథపై ఆసక్తి పెరి గింది.'మైసా' చిత్రంలో రష్మిక మందన్న ప్రధా న పాత్ర పోషిస్తుం డగా, ఆమెకు ఎదురుగా నిలిచే అత్యంత శక్తి వంత మైన ప్రతినాయ కుడిగా తారక్ పొన్నప్ప పాత్ర ఉ ండబోతుందని సినీ వర్గాలు చెబుతు న్నాయి. 'పుష్ప 2'లో శ్రీవల్లి పాత్రలో నటించిన రష్మి కకు పరోక్షంగా సమస్యలు సృష్టించిన బుగ్గారెడ్డి పాత్రలో తారక్ మెప్పించగా, ఇప్పుడు అదే రష్మి కకు నేరుగా సవాల్ విసిరే విలన్‌గా కని పించడం అభిమానుల్లో ఆసక్తిని రెట్టింపు చేస్తోంది.



## స్టార్ హీరోయిన్‌గా మెరిసి ఇప్పుడు బిజినెస్ క్వీన్

సినిమా ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందిన తర్వాత వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యం ఇచ్చి వెండితెరకు దూరమైన నటీమ ణుల్లో అసిన్ ఒకరు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అగ్రహీరోల సరసన నటించి తనకం టూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ఆమె, ప్రస్తుతం వందల కోట్ల ఆస్తులతో వార్తల్లో నిలుస్తున్నారు. తెలుగు ప్రేక్షకులకు అసిన్ అంటే ప్రత్యేక అభిమానం. వెంకటేష్, పవన్ కళ్యాణ్, నందమూరి బాలకృష్ణ వంటి స్టార్ హీరోలతో కలిసి నటించి అనేక విజయా లను అందుకుంది. అదే సమయంలో తమిళం లో నూ విజయ్, సూర్య, విక్రమ్ వంటి అగ్రహీ రోల సరసన నటించి స్టార్ హీరోయిన్‌గా ఎది గింది.ఆమె కెరీర్‌లో మైలురాయిగా నిలిచిన చిత్రం గజిని. ఈ సినిమా దక్షిణాదిలో సంచల న విజయం సాధించడంతో పాటు హిందీ లోనూ రీమేక్ అయ్యింది. బాలీవుడ్ వెర్షన్‌లో ఆమిర్ ఖాన్ హీరోగా నటించగా, అసిన్ తన పాత్రను మళ్లీ పోషించి ఉత్తరాదిలోనూ భారీ గుర్తింపు పొందింది. తర్వాత రెడీలో సల్మాన్ ఖాన్ సరసన నటించి మరో విజయాన్ని ఖాతా లో వేసుకుంది. అయితే బాలీవుడ్‌లో కెరీర్ మంచి స్థాయిలో కొనసాగుతున్న సమయం లోనే ఆమె వ్యక్తిగత జీవితంపై దృష్టి పెట్టింది.






# అవకాశాల కోసం తెలుగమ్మాయి

హైదరాబాద్, జూన్ 9

తెలుగు సినీ పరిశ్రమలో చిన్న చిన్న పాత్రలతో తన ప్రయాణాన్ని ప్రారంభించి, హీరోయిన్‌గా గుర్తింపు పొందేందుకు కృషి చేస్తున్న నటి పూజిత పొన్నాడ మరోసారి వార్తల్లో నిలిచారు. నటనతో పాటు సోషల్ మీడియాలోనూ చురుకుగా ఉంటూ అభిమానులను ఆకట్టుకుంటున్న ఈ తెలుగమ్మాయి తాజాగా పంచుకున్న ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. 2015లో 'ఉప్మా తినేసింది' అనే షార్ట్ ఫిల్మ్‌తో కెరీర్ ప్రారంభించిన పూజిత, 2016లో విడుదలైన తుంటరి సినిమాతో వెండితెరకు పరిచయమయ్యారు. ఆ చిత్రం ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా, తర్వాత వచ్చిన ఊపిరి సినిమాలో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. అయితే ఆమెకు అసలైన గుర్తింపు తీసుకొచ్చింది రంగస్థలం. ఇందులో హీరో అన్నయ్య ప్రేమిం చే యువతిగా కనిపించిన పూజిత తన నటనతో ప్రేక్షకులను మెప్పిం చారు. ఈ సినిమా విజయంతో ఆమెకు మంచి క్రేజ్ లభించింది. 'రంగస్థలం' తర్వాత వరుసగా పలు చిత్రాల్లో నటించినప్పటికీ, ప్రధాన హీరోయిన్‌గా భారీ గుర్తింపు మాత్రం ఇంకా దక్కలేదు. ఇటీవల కల్కి 2898 ఏడీ సినిమాలో కూడా చిన్న పాత్రలో కనిపించి ప్రేక్షకులను అలరించారు. సినిమాలతో పాటు వెబ్ సిరీస్‌లలోనూ నటిస్తూ తన ప్రతిభను చాటుకుంటున్నారు. ఇక సోషల్ మీడియాలో పూజిత పొన్నాడకు ప్రత్యేక ఫాలోయింగ్ ఉ ంది. ఎప్పటికప్పుడు కొత్త ఫొటోలు, వీడియోలను పంచుకుంటూ అభిమానులతో టచ్‌లో ఉంటారు. తాజాగా ఆమె షేర్ చేసిన స్టైలిష్ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, అభిమానులు లైక్‌లు, కామెంట్లతో ఆమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు. నటనతో పాటు గ్లామర్‌తోనూ ఆకట్టుకుంటున్న పూజిత పొన్నాడకు భవిష్యత్తులో మరిన్ని మంచి అవకాశాలు రావాలని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## పెద్ది బాక్సాఫీస్ దుమ్మురేపుతోంది


మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ హీరోగా నటించిన 'పెద్ది' చిత్రం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కించిన ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలై తొలి ప్రదర్శన నుంచే బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రావడంతో అన్ని ప్రాంతాల్లో భారీ వసూళ్లు నమోదు చేస్తూ దూసుకుపోతోంది.




సుకుమార్ రైటింగ్స్, జియో స్టూడియోస్ సమర్పణలో వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం కేవలం ఐదు రోజుల్లోనే ప్రపంచ వ్యాప్తంగా రూ.315 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించి సరికొత్త రికార్డులు సృష్టించింది. రామ్ చరణ్ కెరీర్‌లో అత్యంత వేగంగా రూ.300 కోట్ల క్లబ్‌లో చేరిన సోలో చిత్రంగా 'పెద్ది' ప్రత్యేక గుర్తింపు పొందింది. పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామాలో జాన్వీ కపూర్ కథానాయికగా నటించగా, కన్నడ స్టార్ హీరో శివ రాజ్‌కు మార్ కీలక పాత్రలో మెప్పించారు. అలాగే బొమన్ ఇరానీ, జగపతి బాబు, దివ్యేందు తదితర ప్రముఖ నటులు ముఖ్య పాత్రల్లో నటించి కథకు మరింత బలం చేకూర్చారు. చిత్రానికి ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందించిన సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ప్రతి సన్నివేశాన్ని మరింత ఎలివేట్ చేసేలా ఆయన సంగీతం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. మరోవైపు ప్రముఖ ఛాయాగ్రాహకుడు రత్నవేలు అందించిన అద్భుతమైన విజువల్స్ సినిమాకు ప్రత్యేకమైన అందాన్ని తీసుకొచ్చాయి.

## హిట్ కోసం ఎదురుచూస్తున్న అనన్య నాగళ్ల


టాలీవుడ్‌లో ప్రతిభ, అందం ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో అవకాశాలు దక్కకపోవడంతో పోరాడుతున్న హీరోయిన్లలో అనన్య నాగళ్ల ఒకరు. వరుసగా సినిమాలు చేస్తూ నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ఈ తెలుగమ్మాయి, ఒక భారీ కమర్షియల్ హిట్ కోసం ఎదురుచూస్తోంది. తెలుగు అమ్మాయిలకు ప్రస్తుతం సినీ పరిశ్రమలో మంచి అవకాశాలు లభిస్తున్న నేపథ్యంలో అనన్య నాగళ్ల కూడా తన ప్రతిభతో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ప్రతి సినిమాలో భిన్నమైన పాత్రలు ఎంచుకుంటూ నటిగా తన సామర్థ్యాన్ని నిరూపించుకుంటోంది. మల్లేశం సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైన అనన్య నాగళ్లకు తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు లభించింది. ప్రియదర్శి హీరోగా నటించిన ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. సినిమాల్లోకి రాకముందు సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేసిన అనన్య, నటనపై ఆసక్తితో సినీ రంగంలో అడుగుపెట్టింది. తర్వాత ప్లేబ్యాక్లో నటించిన ఆమెకు అసలైన బ్రేక్ వకీల్ సాబ్ ద్వారా వచ్చింది. ఇందులో ఆమె నటన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.





## 'దూత 2'లో భూమిక నాగచైతన్య సిరీస్‌పై ఆసక్తికర వార్తలు

అక్కినేని యువ హీరో నాగ చైతన్య ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఒకవైపు 'వృష కర్మ' చిత్రంలో నటిస్తూనే, మరోవైపు తనకు డిజిటల్ వేదికపై ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన 'దూత' వెబ్ సిరీస్ రెండో సీజన్ పనుల్లోనూ పాల్గొంటున్నారు. ఇప్పటికే అధికారికంగా ప్రారంభమైన 'దూత 2'పై సినీ వర్గాల్లో ఆసక్తికరమైన వార్తలు వినిపిస్తున్నాయి. దర్శకుడు విక్రమ్ కె కుమార్ రూపొందించిన 'దూత' తొలి సీజన్ ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ పొందింది. హారర్, మిస్టరీ, థ్రిల్లర్ అంశాల సమ్మేళనంగా తెరకెక్కిన ఈ సిరీస్ ఓటీటీ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు నాగచైతన్యకు డిజిటల్ ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. ఇప్పుడు రెండో సీజన్‌ను మరింత భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు సమాచారం.తాజాగా సినీ వర్గాల్లో వినిపిస్తున్న కథనాల ప్రకారం ప్రముఖ నటి భూమిక చావ్లా 'దూత 2'లో కీలక పాత్ర పోషించనున్నారట. దీనిపై అధికారిక ప్రకటన రానప్పటికీ, ఆమె పాత్ర కథలో అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంటుందని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే నాగచైతన్య-భూమిక కాంబినేషన్ మరోసారి ప్రేక్షకులను అలరించనుంది.ఇప్పటికే 2018లో విడుదలైన సవ్యసాచి చిత్రంలో నాగచైతన్యతో కలిసి నటించిన భూమిక, ఇప్పుడు 'దూత 2'లో మరో ఆసక్తికరమైన పాత్రలో కనిపించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. కథలో కీలక మలుపులకు కారణమయ్యే పాత్రను ఆమె పోషించనున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. మొదటి సీజన్‌లో వార్తాపత్రికల ద్వారా ముందుగానే జరిగే ఘటనలను తెలియజేసే వినూత్న కాన్సెప్ట్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. భయానక మిస్టరీని దర్శకుడు విక్రమ్ కె కుమార్ ఆసక్తికరంగా ఆవిష్కరించగా, ఇప్పుడు రెండో సీజన్‌లో పూర్తిగా కొత్త కథా నేపథ్యంతో ప్రేక్షకులను థ్రిల్ చేయడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం.






## పెద్దిపై అల్లు అర్జున్ ప్రశంసలు

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన 'పెద్ది' చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా ప్రదర్శితమవుతున్న నేపథ్యంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ చేసిన వ్యాఖ్యలు సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీశాయి. సినిమా వీక్షించిన అనంతరం సోషల్ మీడియా వేదికగా స్పందించిన అల్లు అర్జున్, రామ్ చరణ్ నటనతో పాటు దర్శకుడు బుచ్చిబాబు సనా మరియు చిత్ర బృందంపై ప్రశంసల వర్షం కురిపించారు. 'ఎక్స్' వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడించిన అల్లు అర్జున్, "నిన్న రాత్రి 'పెద్ది' సినిమా చూశాను. రామ్ చరణ్ అద్భుతమైన నటన కనబరిచాడు. ముఖ్యంగా ఆయన శారీరక మార్పు, పాత్ర కోసం చేసిన కృషి అసాధారణంగా ఉన్నాయి. పాత్రలో పూర్తిగా లీనమై ఎంతో శక్తివంతమైన నటనను ప్రదర్శించాడు. డ్యాన్స్‌లలోనూ తన ప్రత్యేకతను మరోసారి చాటుకున్నాడు. చరణ్‌ను చూస్తుంటే నిజంగా గర్వంగా అనిపించింది" అంటూ కొనియాడారు. సినిమాలో కీలక పాత్ర పోషించిన జగపతి బాబు నటనను కూడా ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. అలాగే హీరోయిన్ జాన్వీ కపూర్‌తో పాటు ఇతర నటీనటులు తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారని పేర్కొన్నారు. చిత్ర నిర్మాణ విలువలు, సాంకేతిక నైపుణ్యం కూడా ప్రశంసనీయమని చెప్పారు. దర్శకుడు బుచ్చిబాబు సనాపై ప్రత్యేకంగా స్పందించిన అల్లు అర్జున్, "రామ్ చరణ్‌ను మరో స్థాయిలో ఆవిష్కరించిన దర్శకుడు బుచ్చిబాబు సనాకు ప్రత్యేక అభినందనలు.

"This newspaper/periodical is published by KALIDINDI SUMALATHA from 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of **RS USAR PUBLICATIONS**, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by **KALIDINDI SUMALATHA** at **KING DIGITAL OFFSET PRINTERS**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA – 500020. **PRGI NO: TGTEL/26/A2948**, Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467